తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
11 ఏప్రిల్ 2026
పేజీలు : 8

## ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించడమే

# ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- నందిమేడారంలో 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి



**పెద్దపల్లి/ధర్మారం,ఏప్రిల్ 10(జనంసాక్షి) :** పేద ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శుక్రవారం ధర్మారం మండలం నందిమేడారం గ్రామంలో 575 లక్షల తో నూతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని లిమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లి, లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలిలితో కలిసి రిబ్బన్ కత్తిరించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యం అనేది మానవునికి అత్యంత ప్రాముఖ్యమైందని ,గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా, వారి ఇంటి వద్దనే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ ఆరోగ్య కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు.నంది మేడారం సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించడానికి ముందు తాను ఎన్నోసార్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసి ఆసుపత్రికి సంబంధించిన పరికరాలు, నిధులు, వైద్య సిబ్బంది గురించి ప్రతిపాదనలు అందించిన వెంటనే ఆరోగ్య శాఖ మంత్రి నిధులు మంజూరు చేశారని మంత్రి తెలిపారు. సామాజిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి ఎప్పటికప్పుడు పరిశుభ్రత ,నాణ్యమైన వైద్యం అందేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని, ధర్మారం మండలానికి అభివృద్ధి కార్యక్రమాల కోసం అవసరమైన ప్రతిపాదనలు అందించాలని, నిధులు మంజూరు విషయంలో ప్రభుత్వా దృష్టికి తీసుకువెళ్తానని మంత్రి అన్నారు. నందిమేడారం మిగతా 7లో




## పుష్కరాల ఘాట్లకు వెళ్లే రోడ్లను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,ఏప్రిల్ 10(జనంసాక్షి) :** పుష్కరాల ఘాట్లకు వెళ్లే రోడ్లను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,ఇంజనీరింగ్ చీఫ్ మోహన్ నాయక్‌లితో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని మంథని, గోలివాడ గోదావరిఖని పుష్కర ఘాట్లకు వెళ్లే రహదారులను నిర్ణీత సమయంలో గా పూర్తి చేయాలని, పుష్కరాల సమయంలో గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర వద్ద రోజుకు 30 వేల మంది భక్తులు వస్తారనే అంచనా తో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర వద్ద 50 శాతం వరకు శాశ్వత పనులు పూర్తయ్యాయని, అక్కడ స్నానాల ఘాట్, కళ్యాణ కట్ట, పిండె ప్రధానం చేసే స్థలం ఏర్పాటు పనులు రోజుకు లక్ష మంది భక్తులు వచ్చిన తట్టుకునేలా చేపట్టాలన్నారు.మంథని గౌతమేశ్వర ఆలయం వద్ద గోదావరి పుష్కరాల సమయంలో రోజుకు రెండు లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని , ఇక్కడ సురబండేశ్వర్ స్వామి టెంపుల్ నుండి శివాలయం వరకు ఉన్న ఘాట్ వద్ద ఇన్ ఢ ఔట్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. మంథని పట్టణంలోని అన్ని దేవాలయాలకు అంతర్గత రోడ్లు నిర్మించాలని, పుష్కర ఘాటు వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఇఇ బావ్ సింగ్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య సేవలను రోగులు

## సద్వినియోగం చేసుకోవాలి

- ఉచిత ఆయుష్ వైద్య శిబిరంలో పాల్గొన్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఏప్రిల్ 10(జనంసాక్షి) :** ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం పెద్దపల్లి జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఉచిత ఆయుష్ వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి లికలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆయుర్వేద, హోమియో, యునాని మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, జిల్లా ఆయుష్ ఆస్పత్రిలో రోజు100నుండి 120 మంది బయటి రోగులు వైద్య సేవలు వినియోగించు కుంటు న్నారని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన మందులు , వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారని జిల్లా ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు.అంతకంటే ముందు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రకరకాల యునాని, ఆయుర్వేదిక్, హోమియోపతి మెగా వైద్య శిబిర మందుల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య వైద్యశాఖ అధికారి డాక్టర్. ప్రమోద్ కుమార్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్. శ్రీధర్, ఆయుష్ వైద్యులు ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## యువత చదువు తో పాటు క్రీడల్లో రాణించాలి

- కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంటును విజయవంతం చేయాలి



**వేములవాడ, ఏప్రిల్ 10 (జనంసాక్షి):** యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్న సందర్భంగా రెండవ బైపాస్‌లో క్రీడా ప్రాంగణమును టీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరిట కేసీఆర్ కప్ క్రికెట్ పోటీలు నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువత చెడు వ్యాసనాలకు గురికాకుండా క్రీడల పట్ల ఆకర్షితులై పోటిపడాలనీ సూచించారు.కేటీఆర్ యువకులకు క్రీడలకు మంచి అవకాశాలు కల్పిస్తున్నారని,వేసవి సెలవుల నేపథ్యంలో యువతకు ఈ పోటీలు తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకునేందుకు వేదిక కానున్నాయని పేర్కొన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.50వేలు ద్వితీయ బహుమతి రూ.25వేలు వేల చొప్పున నగదు ప్రోత్సాహకంతో పాటు షీల్డు అందజేయనున్నట్లు వివరించారు.అనంతరం జట్ల పేర్లను నమోదు చేసుకున్నారు.28 వార్డులకు గాను రెండు వార్డులకు ఒక్క టీం చోప్పున 14టీంలతో డ్రా లు తీసి షెడ్యూల్ ప్రకారం ఆడించనున్నట్లు తెలిపారు సినియర్ క్రికెట్ క్రీడాకారుడు పెద్ది రాజు పర్యవేక్షణలో క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు ప్యాక్స్ మాజీ చైర్మెన్ ఏనుగు తిరుపతి రెడ్డి,రామతీర్థపు రాజు,మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్,గోలి మహేష్,సిరిగిరి చందు, జోగిని శంకర్,నాయకులు గూడూరు మధు,వాసాల శ్రీనివాస్,గుడిసె సదానందం,రేగుల రాజేశం,మామిండ్ల కనకయ్య,పబ్బ మహేశ్,మిర్యాల సంతోష్,జంగిటి సంజీవ్,మంతెన సందిప్,లింగం రాకేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్మికులకు గడిచిన రెండు నెలల బకాయి వేతనాలు చెల్లించాలి

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కోప్పుల శంకర్





**జమ్మికుంట, ఏప్రిల్ 10 (జనం సాక్షి):** జమ్మికుంట మున్సిపాలిటీకి కొత్తగా పాలకవర్గం వచ్చి కోట్లాది రూపాయల నిధులు ఉన్నప్పటికీని కార్మికులకు గడిచిన రెండు నెలల బకాయిలు చెల్లించడం లేదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. ఈ సందర్భంగా కొప్పుల శంకర్ మాట్లాడుతూ కార్మికులు చేసే శ్రమతో రాష్ట్రంలోనే అత్యధిక పన్నుల వసుల్లలో ముందస్తు వరుసలో ఉన్న మున్సిపాలిటీలో కార్మికులకు మాత్రం వేతనాలు చెల్లించకపోవడం బాధాకరమని, సేవలు చేసేది మాత్రం కార్మికులు, అవార్డులు, మెప్పులు పొందేది మాత్రం అధికారులు, పాలకవర్గమా ఎద్దేవా చేశారు. అధికారులకు ఒక నెల వేతనం రాకుంటే వారి కుటుంబాలు ఎలా గడుస్తాయో వారికి తెలుస్తుంది కానీ అట్టడుగు స్థాయిలో పనిచేస్తున్నటువంటి మున్సిపాలిటీ కార్మికులకు జీతాలు ఇవ్వకపోతే వారి కుటుంబాలు ఎలా గడుస్తాయో అధికారులకు తెలియదా అని అన్నారు. అలాగే కార్మికులకు ఇవ్వాల్సిన పండుగ సెలవులు, ఆదివారం సెలవులు ఇవ్వకుండా కొంతమంది జవాన్లు అత్యవసరమైన చావు, పెండ్లిలకు, సంబంధించిన శుభకార్యాలకు సెలవులు అడిగినప్పుడు ఇవ్వకుండా గైర్హాజర్ వేస్తూ జీతాలు కోతలు పెట్టడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ప్రమాదంలో గాయపడిన కార్మికులకి మున్సిపాలిటీ నిధులనుండే ఖర్చులు భరించి కోలుకునేంత వరకు వేతనం చెల్లించాలని జీవో ఉన్నప్పటికీ దానిని అమలు చేయడంలో మున్సిపాలిటీ నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. సానిటైజేషన్, హరితహారం లో పనిచేసే కార్మికులందరికీ ప్రతినెల సబ్బులు, కొబ్బరినూనె, బెల్లం, గ్లౌజులు పనిముట్లు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఆదివారం పండుగ రోజు కూడా స్పెషల్ డ్యూటీ ల పేరుతో పనులు చేయించుకుని తదుపరి రోజు సెలవులు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. మున్సిపల్ కార్మికులకు ఆదివారం పండగ అర్జిత సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు నాయకులు కన్నంసదానందం, సాగర్ల కుమార్, ఏరా రాజకుమారి, గడ్డం శోభన్, బహిరంగ సమ్మయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులతో

# పాటు ఓ బాలుడి అరెస్ట్

### డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలింపు

### వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి నాగేంద్రాచారి

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 10 (జనం సాక్షి) గంజాయి సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు మరో బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరిచినట్లు డి.ఎస్.పి నాగేంద్ర చారి తెలిపారు సిరిసిల్ల పట్టణం సుభాష్ నగర్ కు చెందిన ఎం,డి, సద్దాం, స్థానిక పాత బస్టాండుకు చెందిన ఎంబేరి ఆకాష్, రాజీవ్ నగర్ కు చెందిన మరో బాలుడిని కే, కన్వెన్షన్ హాల్ సమీపంలోని ఖాళీ ప్రదేశంలో గంజాయి సేవిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు గురువారం రోజు సాయంత్రం తనిఖీలు నిర్వహించి అనుమాన స్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. గంజాయి కిట్ల సహాయంతో పరీక్షలు నిర్వహించగా గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయిందని, వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు డిఎస్పి వెల్లడించారు. తాము గంజాయి అలవాటు నుండి బయట పడాలని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చికిత్స పొందేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుపగా ఎన్డిపిఎస్ యాక్ట్ ప్రకారం న్యాయస్థానం అనుమతితో వారిని సిరిసిల్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న డి- అడిక్షన్ సెంటర్ కు పంపడం జరిగిందన్నారు. గంజాయి సంబంధిత సమాచారం లేదా గంజాయి అలవాటు కు బానిసై మానలేని స్థితిలో ఉన్న వ్యక్తుల వివరాలు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని డిఎస్పీ కోరారు. వారికి కౌన్సిలింగ్ నిర్వహించి అవసరమైతే డి అడిక్షన్ సెంటర్ కు పంపించి పునరావాసం కల్పించడం జరుగుతుందన్నారు. డిఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై శ్రీకాంత్ సిబ్బంది ఉన్నారు.



## భీమన్న క్షేత్రంలో సినీ నటుడు సాయి ధరమ్ తేజ్ ప్రత్యేక పూజలు

**వేములవాడ(జనంసాక్షి):** దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధాలయమైన భీమేశ్వర ఆలయంలో సినీ నటుడు ప్రముఖ టాలీవుడ్ హీరో సాయి ధరమ్ తేజ్ శుక్రవారం మొక్కులు చెల్లించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు ఆయనకు వేద మంత్రాలతో ఆశీర్వచనం పలికి, ఆలయ మర్యాదల ప్రకారం శాలువాతో ఘనంగా సత్కరించారు. స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని, తీర్థాన్ని అందజేశారు. మెగా హీరో రాక విషయం తెలుసుకున్న అభిమానులు, భక్తులు ఆలయ పరిసరాలకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. తనను చూడటానికి వచ్చిన వారందరికీ సాయి ధరమ్ తేజ్ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. క్షేత్ర దర్శనం తనకెంతో ప్రశాంతతను ఇచ్చిందని, స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**వేములవాడ రూరల్(జనంసాక్షి) :** వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. వేములవాడ రూరల్ మండల పరిధిలోని 54 మంది లబ్ధిదారులకు రూ.17 లక్షల 85 వేల విలువ గల చెక్కులను ఈ సందర్భంగా ఆయన వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వట్టెంలో సర్పంచ్ రంగు వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం



**కోనరావుపేట(జనంసాక్షి):** కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన మల్యాల దేవయ్య రెండవ కూతురు అలేఖ్య (29) ఈ నెల 9 నుంచి కనిపించడం లేదు. తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో పోషణపక్వాడా కార్యక్రమం

**కోనరావుపేట(జనంసాక్షి):** మండలంలోని శివంగాలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణపక్వాడా కార్యక్రమంలో భాగంగా అంబటి చైతన్య -శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 0-6 సంవత్సరాల పిల్లలను పోషణలోపం లేకుండా చేయాలని, బరువు తక్కువ ఉన్న పిలలకు బాలమృతం ప్లస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. గర్భవతులు ,బాలింతలకు రక్తహీనత లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మజీద్ సయ్యద్, తల్లులు వివో రాజేశ్వరి అంగన్‌వాడి ఉపాధ్యాయురాలు పుట్ట రేణుక పాల్గొన్నారు.



# పేదప్రజలకు ఉత్తమ వైద్య సేవలే లక్ష్యం

## ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



**వేములవాడ, ఏప్రిల్ 10 (జనంసాక్షి):** ప్రజల ఆరోగ్యమే పరమావధిగా వేములవాడలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, వేములవాడ లయన్స్ క్లబ్, మాతృశ్రీ హాస్పిటల్ డాక్టర్ చికోటి సంతోష్ కుమార్ సౌజన్యంతో స్థానిక మున్నూరు కాపు సత్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగానిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ చెన్నమనేని వికాస్, డాక్టర్ దీప మాట్లాడుతూ సమాజ సేవలో భాగస్వాములవ్వడం తమ అదృష్టమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను చేరువ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ శిబిరంలో అన్ని విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. మొత్తం 563 మంది రోగులు ఈ వైద్య సేవలను వినియోగించుకోగా, వారిలో అత్యవసర చికిత్స అవసరమైన 52 మందిని మెరుగైన వైద్యం కోసం ప్రతిమ హాస్పిటల్‌కు రిఫర్ చేశారు. రాబోయే రోజుల్లో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో విస్తృతం చేస్తామని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ శోభారాణి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్, స్థానిక కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వీడీసీ పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి:రత్నగిరి పల్లి వాసు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (జనంసాక్షి)**
దళితులను అవమానించిన రత్నగిరిపల్లి విడిసి పైన ఎస్సీ, ఎస్టీ ,అట్రాసిటీ నమోదు చేయాలని ఏఎస్పి చైతన్య రెడ్డికి శుక్రవారం ఫిర్యాదు చేసిన రత్నగిరి పల్లి గ్రామ దళితులు. అంబేద్కర్ సంఘం నాయకులు. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని రత్నగిరిపల్లి గ్రామంలో మార్చి 27న శ్రీరామనవమి సందర్భంగా ప్రతి సంవత్సరం గ్రామ సర్పంచ్ దంపతులు శ్రీరామనవమి కళ్యాణంలో కూర్చుంటారు. ఈ సంవత్సరం గ్రామ సర్పంచ్ పూజలో కూర్చోవాలి కానీ వారికి అనుకూలించలేకపోవడంతో వారికి బదులు గ్రామ వార్డు సభ్యులు మల్లరపు రమేష్ దంపతులు కూర్చుంటామని చెప్పడంతో పూజ ఖర్చు కూడా భరించాలని గ్రామ వీడిసి కమిటీ చెప్పడంతో శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవంలో కూర్చుంటానని చెప్పడం జరిగిందని, దళిత వార్డు సభ్యుడని గ్రామానికి చెందిన వీడిసి కలుపుకొని మాట్లాడి దళితులను శ్రీరామనవమి పూజలో కూర్చోవద్దని వారికి తెలియకుండానే శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం పూర్తి చేశారనీ. అంతేకాకుండా దళితులు మేము చెప్పినట్టు వినాలి, చెప్పినట్టు వినకపోతే 10 పదివేల జరిమానా విధిస్తామని,మీకు వరి కోత మిషన్ కూడా పంపమని,భూమి దున్నే దానికి టాక్టర్లు కూడా పంపమని, దళితులను ఎలాంటి పనులకు కూడా గ్రామంలో చెప్పొద్దని వీడిసి తీర్మానం చేసిందని, రత్నగిరి పల్లి విడిసి పైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని రత్నగిరి పల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు మల్లరపు రమేష్, సంకపల్లి శ్రీకాంత్, అంబేద్కర్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి గైని రాజు ఉపాధ్య క్షులు సురేష్ డిమాండ్ చేశారు, లేకపోతే అంబేద్కర్ సంఘం ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున ఆందోళనలు ధర్నాలు చేపడతామని డిమాండ్ చేశారు.

## చిన్నారులకు సమతుల్య ఆహారం అందించాలి

**జనం సాక్షి రాయికల్ :** చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు రోగ నిరోధక శక్తికి,మానసిక వికాసానికి సమతుల్యమైన ఆహారం అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ అనుహ్య అన్నారు.శుక్రవారం రాయికల్ మండలం ఇటిక్యాల సెక్టార్ లోని ఇటిక్యాల గ్రామంలో గల మూడవ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల పెరుగుదలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ.....0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారుల పెరుగుదల వివరాలు తీసుకొని సమతుల్య ఆహారం, ఆహార లోపం దాని ప్రభావాల గురించి వివరించారు. కాగా చిన్నారులకు సమతుల ఆహారం ఇవ్వడం వల్ల మానసిక శారీరక ఎదుగుదలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని, చిన్నతనంలోనే ఆరోగ్యకరమైన సమతుల్య ఆహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్,వార్డు సభ్యురాలు మలానీ, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ సంఘ అధ్యక్షుడిగా బోయిని కొమురయ్య ఎన్నిక..

### ఉపాధ్యక్షులుగా కట్ల శంకరయ్య..

**చిగురుమామిడి ఏప్రిల్10 (జనంసాక్షి):** మండలం లోని ముదిమాణిక్యం గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా బోయిని కొమురయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం జరిగిన అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు చెప్పారు.ఉపాధ్యక్షులుగా కట్ల శంకరయ్యను,ప్రధాన కార్యదర్శిగా జేరిపోతుల కుమార్, ఎల్లయ్యలను, కార్యవర్గ సభ్యులుగా కట్ల సంపత్,జేరిపోతుల పోచయ్య, బోయిని లక్ష్మణ్,బోయిని కొమురయ్య,కొల పోశయ్య,కొల శ్రీనివాస్, జేరిపోతుల కుమార్,బోయిని బాలయ్య,బోయిని కృష్ణలను ఎన్నుకున్నట్లు చెప్పారు. ఏప్రిల్ 14న జరిగే అంబేద్కర్ జయంతి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కట్ల సుధాకర్,బోయిని శ్రీనివాస్,బోయిని రాజు,తదితరులు పాల్గొన్నారు.





## కథలాపూర్ మండల తుర్కకాశ సంక్షేమ సంఘం ఏర్పాటు

**కథలాపూర్ ఏప్రిల్ 10(జనంసాక్షి)**
కథలాపూర్ మండలంలో తెలంగాణ రాష్ట్ర తుర్కకాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడేసాబ్ మరియు జగిత్యాల జిల్లా అధ్యక్షులు షేక్ ఇమామ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కథలాపూర్ మండలం కేంద్రంలో మరియు గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.కథలాపూర్ మండల కమిటీ అధ్యక్షులు: సయ్యద్ హుస్సేన్ (హుస్సేన్) ఉపాధ్యక్షులు: సయ్యద్ మౌలాన (బాషు)ప్రధాన కార్యదర్శి: షేక్ రషీద్ (అలీ) సలహాదారులు: సయ్యద్ బాషు (కరీం)క్యాషియర్: సయ్యద్ కమల్ (హైదర్) కథలాపూర్ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులు: షేక్ కరీం (కరీం) ఉపాధ్యక్షులు: షేక్ మాధర్ (కాశీమ్) ప్రధాన కార్యదర్శి: షేక్ కాశీమ్ (కరీం) సలహాదారులు:సయ్యద్ బాషు (కరీం) సయ్యద్ గోరేమియా (కరీం) క్యాషియర్: సయ్యద్ బాబా (బాషు) ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, సయ్యద్ అలీమ్, సయ్యద్ అలీ, షేక్ కరీం, సయ్యద్ షాదుల్ల మరియు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనినూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. సంఘ అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలనీ తెలియజేసారు.

## శ్రావణ్ ఆత్మహత్యకు ప్రభుత్వంమే కారణం

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**ముత్తారం ఏప్రిల్ 10 (జనంసాక్షి)** ముత్తారం మండలం ఓడే డ్ గ్రామానికి చెందిన మారెల్లి శ్రావణ్ హైదరాబాద్ లోని ట్యాంక్ బండి నీటిలో దూకి ఆత్మహత్య పాల్పడ్డాడు. విషయం తెలుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఓడే డ్ గ్రామంలో శ్రావణ్ స్వగృహానికి మృతుని పార్థివ దేహానికి పూల మాలలు వేసి నీవల్ల అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణ్ ఉద్యోగం చేస్తూ గత 6 నెల లుగా సాఫ్ట్వేర్ ఉద్యోగం కోల్పోయి ఎలాంటి ఉద్యోగం రాకపోవడంతో మన స్థానికి చెందిన శ్రావణ్ ట్యాంక్ బండిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలం అయిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆరోపించారు. రాష్ట్రంలో ఐటి శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న శ్రీధర్ బాబు మంథని నియోజక వర్గంలోని యువతకు ఎలాంటి ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని పుట్ట అన్నారు అన్నారు.శ్రావణ్ ఆత్మహత్యకు కారణం ప్రభుత్వమేనని అయన మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి..

### బిజెపి ఆధ్వర్యంలో ధర్నా..

**గంభీరావుపేట ఏప్రిల్ 10(జనం సాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట గంభీరావుపేట మధ్యగల వాగు వంతెన పై బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని బిజెపి నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు, మండల అధ్యక్షులు కోడె రమేష్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం బిఆర్ఎస్, అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాలు చేతగాని ప్రభుత్వాలని, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ బ్రిడ్జి నిర్మాణ పనులపై మాట్లాడటం లేదని, బిజెపి నాయకులు ఆరోపించారు, బ్రిడ్జి వంతెన పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి 28 నెలలు,గడుస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు, మూడు జిల్లాలకు సంబంధించిన ప్రధాన రహదారి, రైతులకు వ్యాపారులకు, విద్యార్థులకు, ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బ్రిడ్జి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు, వాజిద్ హుస్సేన్, జిల్లాబిజెపి అధికార ప్రతినిధి, దేవసాని కృష్ణ, మండల ఉపాధ్యక్షులు, మోహన్, ప్రధాన కార్యదర్శులు, మల్లేష్ యాదవ్, విగ్నేష్, సోషల్ మీడియా కన్వీనర్, కొక్కు దేవేందర్ యాదవ్, బిజెపి సీనియర్ కార్యకర్తలు డాక్టర్ సత్యనారాయణ, ఎల్లం రాజు, రాకేష్, నరేష్, రాజు, సీనియర్ కార్యకర్తలు, బిజెపి నాయకులు పాల్గొన్నారు

## చిల్లరీలో సిసి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం

### సర్పంచ్ మీనగొని రాధ మురళి గౌడ్



**పిట్లంఏప్రిల్ 10(జనంసాక్షి);** పిట్లం మండలంలోని పరిధిలోని చిల్లర్గి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద 35 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను సర్పంచ్ మీన గొని రాధ మురళి గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, నాణ్యతా ప్రమాణాలతో పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. సిసి రోడ్లతో గ్రామంలో రూపురేఖలు మారుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వినోద్, గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహావిష్కరణ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే..

**తిమ్మాపూర్ ఏప్రిల్ 10(జనంసాక్షి):** తిమ్మాపూర్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పక్కన మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ ఏర్పాట్లను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం పరిశీలించారు. కరీంనగర్ జిల్లా,తిమ్మాపూర్ మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబూ సాహెబ్ అంబేడ్కర్,భారత ఉప రాష్ట్రపతి బాబూ జగ్జీవన్ రామ్ ల విగ్రహాలను నెలకొల్పినప్పటికీ అనుమతులు లేని కారణంగా ఆవిష్కరణకు నోచుకోవడం లేదు.అయితే రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు సంబంధిత అధికారులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కలిసి గట్టి ప్రయత్నాలు చేయడంతో ఎట్టకేలకు విగ్రహాల ఆవిష్కరణలకు అనుమతులు లభించాయి.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విగ్రహాల ఆవిష్కరణలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వారం రోజుల్లో అన్ని హంగులతో పనులు పూర్తి చేసి ఘనంగా విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.ఎమ్మెల్యే వెంట స్థానిక సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ నాయకులు మోరపల్లి రమణారెడ్డి,మామిడి అనిల్ కుమార్,పోలు రాము,రమేశ్,మాతంగి లక్ష్మణ్,సముద్రాల లక్ష్మణ్,ఒగ్గు దామోదర్ తదితరులు ఉన్నారు.

**ఎమ్మెల్యేను సన్మానించిన దళిత సంఘాల నేతలు**
తిమ్మాపూర్ మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్,బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల ఆవిష్కరణకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించడంలో కీలక భూమిక పోషించిన ఎమ్మెల్యే,డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను శుక్రవారం క్యాంపు కార్యాలయంలో శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి దళిత నాయకులు,అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.








## ముద్దసాని దామోదర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్**

**హుజూరాబాద్, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** మాజీ మంత్రి, దివంగత నేత ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే టైగర్ గా పేరొందిన ముద్దసాని దామోదర్ రెడ్డి విగ్రహ ఏర్పాటును జమ్మికుంట -వీణవంక రహదారిలో ఏర్పాటు చేస్తామని సంచలన ప్రకటన చేశారు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. గురువారం కరీంనగర్ పట్టణ పరిధిలోని సదాశివపల్లిలో 14వ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు కార్యక్రమానికి ఆయన హజరయ్యారు. కార్యకర్తలకు ఆపదవస్తే ఆదుకునే నేతగా,పని విషయంలో ఎంత నిబద్ధతగా ఉంటాడో ప్రజలందరికీ తెలిసిందే.వారి విగ్రహ ఏర్పాటు ప్రకటనతో అప్పటి కమలాపూర్ నియోజకవర్గ నాయకులతో పాటు ప్రస్తుతం ఉన్న హుజూరాబాద్ నియోజకవర్గ నాయకులు,రాజకీయాలకు అతీతంగా దామోదర్ రెడ్డిని అభిమానించే ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గతంలో నుండే విగ్రహ ఏర్పాటు కావాలని ఆయన అభిమానులు కోరుకోగా 14 సంవత్సరాల తర్వాత తొలి ప్రకటన ప్రణవ్ చేయడం రాజకీయాల్లో శుభపరిణామం.ఈ విగ్రహ ఏర్పాటుతో ఆయన గొప్పతనం నేటి యువతరానికి తెలుస్తుందని ప్రణవ్ అన్నారు.

## భీముని మల్లారెడ్డిపేటలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ స్థల పరిశీలన



**గంభీరావుపేట ఏప్రిల్ 10 (జనంసాక్షి):** గంభీరావుపేట మండల పరిధిలోని భీముని మల్లారెడ్డిపేట గ్రామంలో నూతనంగా మంజూరైన విద్యుత్ ఉపకేంద్రం (సబ్‌స్టేషన్) నిర్మాణానికి అధికారులు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. సిరిసిల్ల డివిజనల్ ఇంజనీర్ (డి.ఈ) ఎన్. అంజయ్య నేతృత్వంలో ఏడీఈ శ్రీనివాస్, ఏఈ ఆనంద్, గంభీరావుపేట డైరెక్టర్ జి. నారాయణరావు, సర్పంచ్ మహేష్ మరియు ఉపసర్పంచ్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.ఈ అంజయ్య మాట్లాడుతూ.. రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ లోడ్‌కు అనుగుణంగా, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే లక్ష్యంగా ఈ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల భీముని మల్లారెడ్డిపేటతో పాటు శ్రీ గాద, రామానుజపూర్ గ్రామాల్లో లో-వోల్టేజ్ సమస్యలు తొలగిపోతాయని, నిరంతరాయ విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఎన్పీడీసీఎల్ ద్వారా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వివరించారు.

## ఏఐటీయూసీ నేత వైవీ రావుపై తగిన చర్యలు తీసుకోవాలి



**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 10 (జనంసాక్షి):** గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నేత వైవీ రావుపై తగిన చర్యలు తీసుకోవాలని ఆర్జీ-2 అధికారుల సంఘం జీఎం బండి వెంకటయ్యను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గురువారం రెండో షిఫ్టులో ఓసీపీ-3 ప్రాజెక్ట్‌లో వైవీ రావునేత, అకారణంగా రెండవ షిఫ్ట్ ఇంచార్జీ నీలేష్ మహేంద్రని దుర్భశలాడుతూ, అసభ్యకరమైన భాషలో దూషిస్తూ, దాడి చేయడానికి ప్రయత్నించడం జరిగిందని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్జీ-2 అధికారులు అధిక సంఖ్యలో జీఎం కార్యాలయానికి చేరుకొని దీనిని తీవ్రంగా ఖండిస్తూ, నిరసన వ్యక్తం చేశారు. ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వర్తిస్తున్న అధికారుల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బ తీసే విధంగా ప్రవర్తించిన వైవీ రావు మీద తగిన చర్యలు తీసుకోవలసిందిగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డైరెక్టర్ (పా), జనరల్ మేనేజర్, అధికారుల సంఘం సింగరేణి అధ్యక్షులు, ఏరియా అధ్యక్షులకి వినతి పత్రం ద్వారా కోరారు.

# హుజురాబాద్ సమస్యలపై సీఎస్‌ను కలిసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

## డంపింగ్ యార్డ్ రద్దు సహా పలు అంశాలపై వినతి



**హుజురాబాద్, ఏప్రిల్ 10 (జనంసాక్షి ) :** హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పలు కీలక సమస్యలపై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ను కలిసి వినతి పత్రం సమర్పించారు. నియోజక వర్గంలో నెలకొన్న సమస్యలను సమగ్రంగా వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

**డంపింగ్ యార్డ్‌పై తీవ్ర అభ్యంతరం**

హుజురాబాద్ నియోజకవర్గంలోని సిరిసపల్లి గ్రామంలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్న డంపింగ్ యార్డ్‌పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ డంపింగ్ యార్డ్ కారణంగా హుజురాబాద్ మండలం మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాలన్నీ తీవ్ర కాలుష్యానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.ఈ ప్రాజెక్ట్ అమలైతే పంట పొలాలు, సాగునీరు, తాగునీటి వనరులు , వాతావరణం తీవ్రంగా ప్రభావితమవుతాయని, స్థానిక ప్రజల జీవన విధానం దెబ్బతింటుందని ఆయన పేర్కొన్నారు. నూతన విత్తన ఉత్పత్తికి అనుకూలమైన సమశీతోష్ణ వాతావరణం కలిగిన హుజురాబాద్ ప్రాంతాన్ని "వేస్ట్ టు ఎనర్జీ" పేరుతో కాలుష్య కేంద్రంగా మార్చడం అన్యాయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను రద్దు చేయాలని సీఎస్‌ను కోరారు.

**కల్వల ప్రాజెక్ట్‌పై నిర్లక్ష్యం**

మానకొండూరు నియోజకవర్గంలోని శంకరపట్నం మండలం కల్వల గ్రామంలో నిర్మించాల్సిన కల్వల ప్రాజెక్ట్‌పై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎమ్మెల్యే మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సుమారు 70 కోట్ల రూపాయల వ్యయంతో డీపీఆర్‌లు సిద్ధం చేసినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం పనులు ప్రారంభించకపోవడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు.ఈ ప్రాజెక్ట్ పూర్తయితే హుజురాబాద్ నియోజకవర్గంలో 6000 ఎకరాలకు పైగా వ్యవసాయ భూములకు సాగునీరు, తాగునీరు అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు. రైతుల భవిష్యత్తు దృష్ట్యా ఈ ప్రాజెక్ట్‌ను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**అసంపూర్తిగా ఉన్న రహదారులు- ప్రజల ఇబ్బందులు**

నియోజకవర్గంలోని పలు రహదారుల నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. వీణవంక మండల కేంద్రంలో నాలుగు వరుసల రహదారి నిర్మాణం పూర్తికాకపోవడం, జమ్మికుంట ఇల్లంతకుంట హుజురాబాద్ మండలంలో ప్రధాన రహదారులు రాచపల్లి నుండి నాగంపేట, రాచపల్లి నుండి బూజునూర్, కనుకులగిద్ద నుండి చెల్పూర్ రోడ్లు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో అర్ధాంతరంగా నిలిచిపోవడం అభివృద్ధి లోపాన్ని సూచిస్తున్నాయని విమర్శించారు. ఈ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

**పెండింగ్ బిల్లుల విడుదలపై విజ్ఞప్తి**

నియోజకవర్గంలో ఇప్పటికే పూర్తయిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. కాంట్రాక్టర్లు మరియు పనులు చేపట్టిన సంస్థలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, వెంటనే బిల్లులను విడుదల చేయాలని సీఎస్‌ను కోరారు. హుజురాబాద్ సమస్యలపై సీఎస్‌ను కలిసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి డంపింగ్ యార్డ్ రద్దు సహా పలు అంశాలపై వినతి హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పలు కీలక సమస్యలపై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ను కలిసి వినతి పత్రం సమర్పించారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను సమగ్రంగా వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



# సింగరేణిని కాపాడుకుందాం

**-ఒక్క రోజు సమ్మె చేద్దాం**

**-హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్**

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 10 (జనంసాక్షి):** సింగరేణిని కాపాడుకుందాం... సింగరేణి భవిష్యత్తు ప్రణాళిక తయారు చేయడానికి సిద్ధంగా ఉండాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ కోరారు. శుక్రవారం ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 కృషి భవన్‌లో ఏర్పాటు చేసిన ద్వారా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణిలో నిలిచిపోయిన మెడికల్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. మెడికల్ బోర్డు గురించి కార్మిక సంఘాలు అన్నీ కలిసి కార్మికులందరి ఐక్యంతో ఒక్కరోజు సమ్మె చేయిద్దామని పిలుపునిచ్చారు. చేతగాని సంఘాలను గెలిపించడం వల్లనే ఈరోజు కార్మికుల దుస్థితి అంధకారంలో పడ్డదని, హక్కులు కాలరాస్తున్నారని, ఉన్నవారిని పోగొడుతున్నారని, ఎన్నికల అప్పుడు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కేశారన్నారు. సింగరేణి మొత్తం రాజకీయ జోక్యం చేసి అట్టడుగు అడుగుకు వెళ్లే స్థాయికి చేరుకుందన్నారు. దీన్ని పూర్తిగా హెచ్ఎంఎస్ వ్యతిరేకిస్తుందన్నారు. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం నూతన బొగ్గుగనులను ఏర్పాటు చేసి సింగరేణి సంస్థకే అప్పజెప్పాలన్నారు. కొత్త బొగ్గు గనులను ఏర్పాటు చేస్తే నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలన్నారు. అదే విధంగా నాలుగు లేబర్ కోర్టులను సింగరేణిలో అమలు చేయొద్దని, ఇక్కడున్న కార్మిక సంఘాలన్నీ కలిసి సీఎం రేవంత్ రెడ్డికి మెమోరండం ఇవ్వాలని కోరారు. కార్మికులను వేధించి వారికి చార్జీషీట్లు ఇవ్వడం సరికాదని అధికారులకు సూచించారు. డివిజన్ ఉపాధ్యాక్షుడు దావు రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ద్వారా సమావేశంలో హెచ్ఎంఎస్ నాయకులు ఆరెల్లి పోచం, భువనగిరి సమ్మయ్య రత్నాకర్ రెడ్డి, సంపత్, నీళ్ల రవి, అభిషేక్, పసాద్, ఎస్. రాజు జితేందర్ రెడ్డి, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్



**గోదావరిఖని, జనంసాక్షి :** గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతను పెంపొందించడానికి, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడినవి.ఈ తనిఖీలు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి , ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో ముఖ్యమైన రహదారులు, జంక్షన్లు, రద్దీ ప్రాంతాలలో తనిఖీలను నిర్వహించి మద్యం సేవించి వాహనం నడుపుతున్న పలువురిని గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో బ్రీత్ అనలైజర్ పరికరాల సహాయంతో డ్రైవర్లను పరీక్షించడం జరిగింది. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై కేసులు నమోదు చేసి, అవసరమైన చోట వాహనాలను సీజ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజలకు సూచించినది ఏమనగా, మద్యం సేవించిన తరువాత వాహనాలు నడపకూడదని, ఇది ప్రమాదాలకు దారి తీస్తుందని, తమతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుందని హెచ్చరించారు. రోడ్డు భద్రత నిబంధనలను కచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## హిందూ సమ్మేళనం కరపత్రాల ఆవిష్కరణ

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 10 (జనంసాక్షి):** ఈ నెల 14న కేశవ్ నగర్ (8వ కాలనీ) లో నిర్వహించనున్న 'హిందూ సమ్మేళనం' కరపత్రాలను హిందూ సంఘాల నాయకులు శుక్రవారం కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. హిందూ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... హిందూ సమాజంలో ఐక్యతను పెంపొందించడం, భారతీయ సంస్కృతిని కాపాడుకోవడం, సామాజిక సామరస్యాన్ని చాటిచెప్పడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 4:00 గంటలకు 8వ కాలనీలోని షిర్కే బస్‌స్టాండ్ నుండి భారీ ర్యాలీ ప్రారంభమవుతుంది. అనంతరం స్థానిక షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సమ్మేళనం 'కులము ఇంటి గడప లోపల ఉంది – గడప బయట, మనమంతా హిందువులం' అనే స్ఫూర్తిదాయకమైన నినాదంతో సాగనుందన్నారు. కులాలకు అతీతంగా హిందువులందరూ ఏకం కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.నా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కరపత్రాల ఆవిష్కరణలో దావు రాజి రెడ్డి, ముత్యాల బాలయ్య, నాడెం నరసయ్య, యతిపతి సారంగపాణి, నీలం రవి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## సిరిసిల్ల నుంచి హైదరాబాద్‌కు మరిన్ని బస్సులు పెంచాలి

### బి,ఆర్,ఎస్,వి, నాయకుల డిమాండ్

### ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 10 (జనంసాక్షి)

జిల్లా కేంద్రం సిరిసిల్ల నుండి హైదరాబాద్‌కు బస్సుల సంఖ్యను పెంచాలని బి,ఆర్,ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ ప్రకాష్ రావుకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ సిరిసిల్ల నుంచి హైదరాబాద్‌కు తగిన సంఖ్యలో నేరుగా బస్సులు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రతిరోజూ విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు పెద్ద ఎత్తున హైదరాబాద్‌కు ప్రయాణిస్తున్నప్పటికీ, వేములవాడ నుండి వచ్చే బస్సులు అక్కడికే నిండిపోవడంతో సిరిసిల్ల ప్రయాణికులకు సీట్లు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఉన్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, సిరిసిల్ల డిపో నుంచి హైదరాబాద్‌కు అదనపు బస్సులు వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా ఉదయం 4 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ప్రత్యేక సర్వీసులు నడపాలని సూచించారు.లేదంటే బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఎస్.కె అప్రోచ్, ఆరెల్లి వినయ్ కుమార్, ఎండి సమీర్, మదుపు ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయుసి ఆర్జీ వన్ బ్రాంచికి నూతన నాయకత్వం..

గోదావరిఖని, జనంసాక్షి :

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కమిటీ సమావేశం గురువారం సాయంత్రం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె



అశోక్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతా రామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సమావేశంలో సేవ్ సింగరేణి పోరు జాత కార్యక్రమం పై, సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు పోరాట కార్యక్రమం గురించి చర్చ జరిగింది. అనంతరం ఆర్జీ వన్ బ్రాంచి కమిటీ కి బ్రాంచి కార్యదర్శి గా కామ్రేడ్ రంగు శ్రీను ను, సహాయ కార్యదర్శి గా మాదన మహేష్ ను ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా యూనియన్ బాధ్యతలు స్వీకరించిన నాయకులకు ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్స్, పిట్ కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

## ఈ నెల 14 న హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలి

మంథని, ( జనంసాక్షి ) :



ఈ నెల 14 న పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని అంగడి బజారులో నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ ఉత్సవ సమితి కమాన్ పూర్ ఉప మండలం అధ్యక్షులు ముకుంద రాజన్న కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు శుక్రవారం హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లు, కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. హిందూ సమాజాన్ని చైతన్య పరిచి సమైక్య పరిచే దృఢ సంకల్పంతో ఈ మహత్తర హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. హిందువుల్లో ఐక్యత భావం పెంపొందించడం, హిందూ సమాజం పట్ల గౌరవ భావాన్ని, ఏకాత్మ భావన, స్వధర్మం పట్ల అంకిత భావం, సేవా గుణం వంటి వాటిని వికసింపజేసేందుకు నిర్వహిస్తున్న హిందూ సమ్మేళనం కార్యక్రమంలో హిందువులు అందరూ కుటుంబ సమేతంగా పాల్గొనగలరని కోరారు. ఈ హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విష్ణుసేవానంద గిరి స్వామి, తారా బాయి, సామల కిరణ్ హాజరావుతున్నారన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో హిందువులు తరలివచ్చి "హిందూ సమ్మేళనం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువత క్రీడా స్ఫూర్తితో ఆడాలి

### నాస్కాబ్ చైర్మన్: కొండూరు రవీందర్ రావు

### నేటి నుంచే సిరిసిల్లలో క్రికెట్ పోటీలు

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 10 (జనంసాక్షి)

యువత సోషల్ మీడియాకు పరిమితమై, కాలయాపన చేయకుండా ఉండేందుకు సిరిసిల్లాలో తెలంగాణ ప్రదాత కెసిఆర్ పేరు మీద కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించినట్లు నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు తెలిపారు. సిరిసిల్ల జూనియర్ కళాశాల మైదానంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కేసీఆర్– 2026 క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా మున్సిపల్ వార్డుల వారిగా ఆడే క్రికెట్ జట్లను నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు డ్రా తీసి, నిర్వహణ ప్రణాళికను ప్రకటించి ఈ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రికెట్ టోర్నమెంట్ లో అధిక సంఖ్యలో యువత పాల్గొంటుందని, బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ నేతృత్వంలో ఆయన ఆదేశాల మేరకు నేటి నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడలు సోషల్ మీడియాకు టీవీలకు యువత అంకితం కాకుండా ఈ క్రీడలు ప్రేరేపించే విధంగా ఉంటాయన్నారు. ఈ క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందించే విధంగా మానసికోల్లాసంగా ఉంటాయని పేర్కొన్నారు. యువత క్రీడా స్ఫూర్తితో ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, కౌన్సిలర్ లు మ్యానరవి, దూడం రజని శ్రీనివాస్, మంచె శ్రీనివాస్ టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## రచ్చపల్లిలో చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

మంథని, ( జనంసాక్షి ) :

పెద్దపల్లి జిల్లా మంథని మండలం రచ్చపల్లి గ్రామ పంచాయతీ వద్ద గ్రామ ప్రజలకి ప్రయాణికులు ఎండాకాలం అయినందున త్రాగు నీటి కోసం రచ్చ పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలక వర్గం ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ కనవేన స్వప్న శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మిరియాల ప్రసాద్ రావ్, ఉప సర్పంచ్ గుర్రం సృజన సదా నందం, వార్డ్ మెంబెర్ వంకు దోత్ సమ్మక్క, పంచాయతీ కార్యదర్శి పోషం, సింగన వేన మల్లేష్, అశోక్, సతీష్, ఐలికొమురయ్య, సిరిశెట్టి మొగిలి, వడ్లకొండా రామస్వామి. ఆషాడం కుమార్, సాయి, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రూ. 2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

బోధన్, ఏప్రిల్ 10 ( జనంసాక్షి ) :

బోధన్ మండలం ఖండ్ గావ్ గ్రామానికి చెందిన మిసాలే ముకుంద్ విద్యుత్ షాక్ తో మృతి చెందగా శుక్రవారం కల్దుర్కి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా జేపీఏ ఇన్సూరెన్స్ క్లెయిమ్ కింద 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని సంఘం కార్యదర్శి శ్రీనివాస్ చారి అందించారు. ఖండ్ గావ్ గ్రామానికి చెందిన మిసాలే ముకుంద్ విద్యుత్ షాక్ తో మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే కల్దుర్కి సహకార సంఘంలో సభ్యునిగా ఉన్న ఆయనకు జేపీఏ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించారు. దాంతో నేడు కల్దుర్కి సహకార సంఘం కార్యదర్శి శ్రీనివాసచారి చేతుల మీదుగా మృతుని భార్య మిసాలే రమాబాయికి రెండు లక్షల చెక్కును అందించారు. సకాలంలో పంట రుణాలను రెన్యువల్ చేసిన రైతులకు రూ. 2 లక్షల వరకు యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ సదుపాయం ఉంటుందన్నారు. సంఘ పరిధిలోని రైతులు తమ పంట రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని సహకార సంఘం కార్యదర్శి శ్రీనివాస్ చారి కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి శ్రీనివాస్ చారి, బ్యాంకు మేనేజర్ సంతోష్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కృషి చేయాలి

### బక్కి వెంకటయ్య కు వినతి పత్రం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (జనంసాక్షి)

ఎస్సీ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కృషి చేయాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు వినతి పత్రం శుక్రవారం అందజేశారు. కామారెడ్డి జిల్లాలో గల నాలుగు అసెంబ్లీలు కామారెడ్డి, ఎల్లారెడ్డి,బాన్స్ వాడ, జుక్కల్ సుదూర ప్రాంతాల నుంచి వచ్చి కామారెడ్డి జిల్లా కేంద్రంలో రూములు రెంటుకు తీసుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఎస్సీ విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని, వారి భవిష్యత్తు దృష్ట్యా వారు ఉన్నతంగా చదవడానికి, ఉన్నతంగా ఎదగడానికి సపోర్టుగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎస్సీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టెంకి బాల్ రాజు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



## అక్రమంగా తలరిస్తున్న ఆవులను పట్టుకున్న బీజేపీ నాయకులు

### మండల అధ్యక్షుడు పై దురుసుగా మాట్లాడిన ఎస్ ఐ- రాస్తారోకో చేసిన బీజేపీ నాయకులు

కథలాపూర్, ఏప్రిల్ 10 (జనంసాక్షి): కథలాపూర్ మండలంలోని దుంపేట గ్రామంలో అక్రమంగా ఆవులను తరలిస్తున్నరనే సమాచారంతో గోరక్ష కార్యకర్తలకు మద్దతుగా వెళ్లినటువంటి భారతీయ



జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి పై ఎస్ఐ దురుసుగా మాట్లాడినందుకు నిరసనగా రోడ్డు పై రాస్తారోక చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**మున్నూరుకాపు భవన నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తా**

**ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్**

**ఎడపల్లి, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :**
ఎడపల్లి మండల కేంద్రంలో నూతనంగా నియమిస్తున్న మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణానికి పూర్తి సహకారాన్ని అందిస్తానని ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రామచందర్ స్పష్టం చేశారు. శుక్రవారం ఎడపల్లి గ్రామానికి చెందిన మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు సర్పంచును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎడపల్లి మండల కేంద్రంలోని మున్నూరు కాపు కులస్తుల అభివృద్ధి కోసం తన పూర్తి సహకారాన్ని అందిస్తానన్నారు. సంఘ సభ్యులు సమిష్టిగా నిర్ణయాలు తీసుకొని అభివృద్ధి బాటలో పయనించాలని సర్పంచ్ కందగట్ల రామచందర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు ఆకుల సంతోష్, కంజర్ వినాయక్ రాజు, కంజర్ ఓం ప్రకాష్, వార్డు మెంబర్ బర్దీపూర్ విఠల్ తదితరులు ఉన్నారు.

## మాదిగలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటారు

**టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లని శివ మాదిగ**



**ఎడపల్లి, ఏప్రిల్ 10 ( జనంసాక్షి ) :**
ఎస్సీ రిజర్వేషన్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిష్పక్షపాతంగా వ్యవహరించి మాదిగ, మాదిగ ఉప కులాలకు న్యాయం చేయడం జరిగిందని అందువల్ల మాదిగలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటారని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లని శివ మాదిగ స్పష్టం చేశారు. శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై టీఎమ్మార్పీఎస్ మండల కమిటీని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మారం అవిన్ మాదిగతో కలిసి ప్రకటించారు. ఈ మేరకు టీఎమ్మార్పీఎస్ మండల కమిటీ ప్రకటించగా టీఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా కర్రోల్ల ఆకాష్ మాదిగను ప్రకటించారు. ఈ సందర్భంగా టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లని శివ మాదిగ మాట్లాడుతూ, టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ ఆదేశాల మేరకు టీఎమ్మార్పీఎస్ ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో భాగంగా నేడు ఎడపల్లి మండల కేంద్రంలో టీఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా కర్రోల్ల ఆకాష్ మాదిగను నియమించడం జరిగిందన్నారు. టీఎమ్మార్పీఎస్ మాదిగల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ఇటుక రాజు నాయకత్వంలో మాదిగలంతా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు, సీఎం రేవంత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. మాదిగ, మాదిగ ఉప కులాలు ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న వర్గీకరణను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం అభినందనీయమని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాశిగోళ్ళ సంజయ్, సాయిరామ్, అజయ్, శ్రీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, (జనంసాక్షి) :**



తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని మంథని మంథని పట్టణానికి చెందిన కంద్రకుంట చంద్రిక కు 2.50 లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. చంద్రిక నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2.50 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శుక్రవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.



**కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**పర్సన్ ఇంచార్జి కొత్తూరు రమావతి**

**ఎడపల్లి, ఏప్రిల్ 10 ( జనంసాక్షి ) :**
ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎడపల్లి సహకార సంఘం పర్సన్ ఇన్చార్జి కొత్తూరు రమావతి స్పష్టం చేశారు. శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంతో పాటు జైతాపూర్ సహకార సంఘం పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎడపల్లి మండల తహసీల్దార్ దత్తాద్రి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని తరలించి గిట్టుబాటు ధరను పొందాలన్నారు. ప్రభుత్వం ఎ గ్రేడ్ రకం క్వింటాకు 2389 రూపాయలు, బి గ్రేడ్ రకం క్వింటాకు 2369 రూపాయలు అందిస్తుందని అందువల్ల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. రైతులు మెరుగైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించడంతో పాటు దళారులను నమ్మి మోసపోవద్దని పర్సన్ ఇంచార్జీ కొత్తూరు రమావతి కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దత్తాద్రి, సహకార సంఘం కార్యదర్శి రాజారాం, ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్, ఉప సర్పంచ్ మచ్కూర్ గంగాధర్, మాజీ సహకార సంఘం చైర్మన్ పోల మల్లారెడ్డి, ఆత్మ మెంబర్ కంచరి శ్రీనివాస్, నాయకులు బంజ కామప్ప, బొబ్బిలి శ్రీనివాస్, రెడ్డి, వార్డు మెంబర్లు బర్దిపూర్ విఠల్, కట్కం అరుణ్, ముస్తాక్, దూస గంగాధర్, నాయుడు పోతన్న, మల్కయ్య, సహకార సంఘం సిబ్బంది ప్రభాకర్ గౌడ్, గంగాధర్, సాయిలు, రైతులు పాల్గొన్నారు.



## స్వీపింగ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

**మంథని డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేత**

**మంథని, ( జనంసాక్షి ) :**
ఉద్యోగాల కుదింపు పేరుతో తొలగించిన ఆర్టీసీ స్వీపింగ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో మంథని ఆర్టీసీ డిఎం కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ.. ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగాల కుదింపు పేరుతో బస్టాండ్ మరియు డిపోలో పనిచేస్తున్న మహిళ స్వీపింగ్ కార్మికులను తొలగించడం అన్యాయమని అన్నారు రోజు పని చేస్తేనే పూట గడవని పరిస్థితుల్లో ఉన్న కష్టజీవులను తొలగించి వారి పొట్ట కొట్టడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో డిపో మరియు బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగిస్తూ పరిశుభ్రంగా చేస్తున్న కష్టజీవులను తొలగించడం అంటే పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం వేయడమే అని అన్నారు ఆర్టీసీ యాజమాన్యం కార్మిక కుటుంబాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తొలగించిన స్వీపింగ్ కార్మికులను యధావిధిగా కొనసాగించి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకుల ఏల్పుల సురేష్ స్వీపింగ్ కార్మికులు రాజేశ్వరి వెంకటమ్మ రాజేశ్వరి తదితర కార్మికులు పాల్గొన్నారు.

## 30లోపు ఇంటి పన్ను చెల్లించాలి

**గోదావరిఖని, జనంసాక్షి :**
ఏప్రిల్ 30, 2026 లోపు ఈ ఆర్థిక సంవత్సరం ఇంటి పన్ను చెల్లించినవారికి ఎర్లీ బర్డ్ ఆఫర్ కింద ఐదు శాతం రాయితీ ఉందని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గడువు ముగిసేలోగా ఐదు శాతం రాయితీతో 2026-27 ఆర్థిక సంవత్సరపు ఇంటి పన్ను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు.



## మానసా దేవి ఆలయానికి
# గోల్డ్ వేట్ మిషన్ బహుకరణ

**గన్నేరువరం, ఏప్రిల్ 10 (జనంసాక్షి):**
గన్నేరువరం మండల కేంద్రంలోని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బాబు దర్శన్ శుక్రవారం ఖాసీంపేట శ్రీ స్వయంభు శ్రీ మానసా దేవి ఆలయం కి సుమారు 30 వేల రూపాయల విలువగల గోల్డ్ వైట్ మిషన్ ఆలయ చైర్మన్ ఏలేటి చంద్ర రెడ్డికి అందజేశారు. భక్తులు సమర్పించిన బంగారం, వెండి అభరణాలను తూకం వేయడానికి వర్తిస్తుందని బ్యాంకు మేనేజర్ బాబు దర్శన్ అన్నారు. అనంతరం బ్యాంకు మేనేజర్ బాబు దర్శన్, సిబ్బంది గంట గౌతమ్ ను ఆలయ చైర్మన్ చంద్ర రెడ్డి శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బద్దం తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.
చిగురుమామిడిలో దివ్యాంగులకు ఉచిత కిట్ల పంపిణీ..

## యూత్ ఫోర్ ఫౌండేషన్ తెలంగాణ అసిస్టెంట్ మేనేజర్ మాగాని రాజమౌళి



**చిగురుమామిడి ఏప్రిల్ 10 (జనంసాక్షి):**
దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పించి,ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే యూత్ ఫోర్ జాబ్స్ ఫౌండేషన్ లక్ష్యంగా పనిచేస్తుందని యూత్ ఫోర్ ఫౌండేషన్ తెలంగాణ అసిస్టెంట్ మేనేజర్ మాగాని రాజమౌళి పేర్కొన్నారు. శుక్రవారం చిగురుమామిడి మండల కేంద్రంలోని యూత్ ఫోర్ ఫౌండేషన్ ఉచిత శిక్షణ సెంటర్ లో దివ్యాంగులకు స్వయం ఉపాధి పెంపొందినందుకు యూత్ ఫోర్ జాబ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ కోర్సులలో రెండు నెలల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న దివ్యాంగులకు కుట్టు మిషన్,జిరాక్స్ మిషన్,వెజిటేబుల్,ఎలక్ట్రిషన్ ,ప్లంబింగ్ కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాగాని రాజమౌళి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని ఎనిమిది మండలాలలో దివ్యాంగులకు కిట్లను అందజేశామన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ చేతుల మీదుగా దివ్యాంగులకు ఉచితంగా కిట్లను పంపిణీ చేశారు. దివ్యాంగులకు స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్‌ద్వారా వారికి ప్రత్యేక శిక్షణను అందించి,స్వయం ఉపాధి కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 8మండలాల ఇంచార్జ్ లు మోరే కృష్ణ,దొడ్డే రాజు,ట్రైనర్ మహమ్మద్ రహీం,మొగిలి అరుణ, కోఆర్డినేటర్ చల్లూరి రాజు దివ్యాంగులు పాల్గొన్నారు.

**ఆంజనేయ స్వామి దర్శించుకున్న నటుడు సాయి ధరమ్ తేజ్**



**మల్యాల ఏప్రిల్ 10 (జనంసాక్షి):** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని శుక్రవారం తెలుగు చలనచిత్ర నటుడు సాయిధరమ్ తేజ దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు దర్శించుకున్నారు.ఆలయ అధికారులు అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేదమంత్రాలతో ఆశీర్వదించారు.ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి సాయిధరమ్ తేజ్ ను శాలువాతో సత్కరించి,స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ నీలం రవి,ఆలయ పర్యవేక్షకుడు చంద్రశేఖర్ అర్చకులు అభిమానులు పాల్గొన్నారు.

# 80 సంవత్సరాల చరిత్ర కలిగిన టీఎన్జీవో సంఘం

**❍ ప్రతి ఒక్క నాన్ గెజిటెడ్ ఉద్యోగి సభ్యత్వం లో భాగస్వాములు కావాలి**

**❍ పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులుబొంకూరి శంకర్**




**పెద్దపల్లి,ఏప్రిల్ 10(జనంసాక్షి) :** 2026 సంవత్సరానికి గాను పెద్దపల్లి జిల్లా టిఎన్జీవో అధ్యక్షులు బొంకురి శంకర్ నాయకత్వంలో టీఎన్జీఓ సభ్యత్వ కార్యక్రమం ప్రారంభించారు.,పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ,మిషన్ భగీరథ గ్రిడ్ డిపార్ట్మెంట్, మిషన్ భగీరథ ఇంట్రా డిపార్ట్మెంట్, వెటరినరీ డిపార్ట్మెంట్, జిల్లా విద్యాధికారి కార్యాలయం, సూపరిండెంట్ ఇంజనీరింగ్–ఇరిగేషన్ డివిజన్ కార్యాలయాలలో ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు చెందిన నాన్–గెజిటెడ్ ఉద్యోగులందరూ ఉత్సాహంగా పాల్గొని తమ టీఎన్జీఓ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా శ్రీవిభాగాల వారీగా సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ఉంటుందని, 80 సంవత్సరాల చరిత్ర కలిగిన టిఎన్జీఓ సంఘం లో భాగస్వామ్యం కావడం మన హక్కులను పరిరక్షించుకోవడేమని, పెద్దపల్లి జిల్లాలోని ప్రతి ఒక్క నాన్ గెజిటెడ్ ఉద్యోగి రెండు వందల రూపాయలు చెల్లించి టిఎన్జీఓ సభ్యత్వాన్ని స్వీకరించాల్సిందిగా, తద్వారా ఉద్యోగుల సమస్యల పట్ల ప్రశ్నించే గొంతుకగా మారాలని, టీఎన్జీఓ సంఘ నాయకత్వం ఎప్పుడు ప్రాథమిక సభ్యునికే మొదటి ప్రాధాన్యతనిస్తూ సమస్యల సాధనకు కృషి చేస్తుందని, ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంను విజయవంతం చేయాలని, తదుపరి జరిగే జిల్లా టీఎన్జీఓ ఎన్నికల్లో ఆసక్తిగా పాల్గొని ఉద్యోగుల పక్షాన నిలిచి, ఉద్యోగుల సమస్యలను సాధించే మంచి నాయకుల్ని ఎన్నుకొనుటలో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన గెజిటెడ్ అధికారులు జిల్లా విద్యాధికారి, జిల్లా వెటరినరీ అధికారి, మిషన్ భగీరథ డీ ఏ ఓ మరియు ఇరిగేషన్ అధికారులకు టిఎన్జీఓల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా నాన్ గెజిటెడ్ అధికారులందరూ బొంకూరి శంకర్ చేతుల మీదుగా సభ్యత్వ రసీదును అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ జిల్లా సంఘ భాద్యులు కొమురయ్య, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్, ప్రేమ్ సాగర్, పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు పురుషోత్తం రెడ్డి, వెంకటేశం, హరీష్, సంగీత, మోహన్, వెంకట హన్మంతు, శంకర్, మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ ఉద్యోగులుఅనిత, రాకేష్,రమేష్,శంకర్,వెటరినరీ డిపార్ట్మెంట్ ఉద్యోగులు సౌమ్య, సాధిక్, జహీర్, మంగ, జిల్లా విద్యాధికారి కార్యాలయం ఉద్యోగులు సురేందర్, శ్రీధర్, అమృత, స్నేహ, సూపరిండెంట్ ఇంజనీరింగ్–ఇరిగేషన్ డివిజన్ ఉద్యోగులు కొమురయ్య, ఉమ, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించడమేప్రభుత్వ ధ్యేయం

పరిసర ప్రాంత ప్రజలకు ఈ ఆరోగ్య కేంద్రం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, ఆసుపత్రి భవన నిర్మాణం కొరకు స్థలాన్ని ఉచితంగా ఇచ్చిన స్థలదాత కీర్తిశేషులు మురళీధర్ రావుకు వారి కుటుంబ సభ్యులకు, భవన నిర్మాణం కొరకు పనిచేసిన అధికారులకు, ఇంజనీర్లకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడకుండా, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉచిత వైద్య సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య పరికరాలు, సరిపడా మందులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో రాజీ పడబోమని ,నందిమేడారం సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిరంతరం వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ లా నాయక్, వైస్ చైర్మన్ లింగయ్య, సర్పంచ్ వీర్ పాల్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపర్ండెంట్ డాక్టర్. కే శ్రీధర్,ఆసుపత్రి సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి ఆడబిడ్డ వివాహానికి చేయూత

**❍పేదింటి ఆడబిడ్డ వివాహానికి పెళ్లి కానుక అందించిన ఐతరాజుపల్లి యువ నాయకులు వై కే ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడ్డి సాయికిషోర్ గౌడ్**

**❍ వై కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30 వేల రూపాయల విలువగల పెళ్లి బోల్లు వితరణ**

**సుల్తానాబాద్,ఏప్రిల్ 10(జనంసాక్షి) :** మండలం లోని ఐతరాజుపల్లి గ్రామానికి చెందిన పేదింటి ఆడబిడ్డ దండవేణి శాంత కుమార్తె దండవేణి సంధ్య వివాహం ఈ నెల ,25వ తేదిన ఉండగా విషయం తెలుసుకున్న ఐతరాజుపల్లి యువనాయకులు వై కే ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడ్డి సాయికిషోర్ గౌడ్ వై కే ఫౌండేషన్ సంస్థని ఆశ్రయించి వై కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30 వేల రూపాయల విలువ గల పెళ్లి బోల్లు ఆ కుటుంబానికి అందజేసి బాసటగా నిలిచారు.ఈ సందర్బంగా మడ్డి సాయికిషోర్ గౌడ్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డ వివాహానికి చేయూత అందించే ఒక గొప్ప అవకాశం రావడం చాలా సంతోషం గా ఉందని అలాగే నేను అడిగిన వెంటనే నాపై నమ్మకం ఉంచి స్పందించి అండగా నిలిచిన వై కే ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం బోల్లు అందజేసిన సాయికిషోర్ గౌడ్ వై కే ఫౌండేషన్ సభ్యులకు ఆడబిడ్డ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో స్థానిక వార్డు సభ్యులు దాసరి రమ్య రెడ్డి, కొత్తూరి నవతా – సత్యనారాయణ, ఐతరాజుపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈర్ల మల్లయ్య, కల్వల కనుకయ్య, గ్రామస్తులు దండవేణి స్వామి, సతీష్, యువకులు అరవింద్, అమరేందర్, నవీన్,శ్రీకాంత్,రాహుల్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.




## విశ్వబ్రాహ్మణ హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం

**ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెల్లోజు రాజు**

**పెద్దపల్లి,ఏప్రిల్ 10(జనంసాక్షి) :** విశ్వబ్రాహ్మణుల హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేస్తామని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెల్లోజు రాజు స్పష్టం చేశారు.శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కమాన్ రోడ్ ప్రెస్ క్లబ్ లో జిల్లా అధ్యక్షుడు భీమోజు సురేందర్ చారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో చెల్లోజు రాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆత్మార్పణలు చేసుకున్న చరిత్ర విశ్వబ్రాహ్మణులదని,కానీ గత పాలకులు తమను కేవలం ఓటు బ్యాంకుగా చూసి మోసం చేశారని మండిపడ్డారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తమకు నమ్మకం ఉందని,అయితే అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లవుతున్నా తమ ప్రధాన డిమాండ్ అయిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుపై స్పష్టత ఇవ్వకపోవడం విచారకరమన్నారు.తక్షణమే కార్పొరేషన్ ఏర్పాటు చేసి,నిధులు కేటాయించడంతో పాటు పాలక మండలిని నియమించాలని డిమాండ్ చేశారు.అనంతరం సంఘం బలోపేతంపై మాట్లాడుతూ 2021నుండి రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఎర్రోజు భిక్షపతి ఐదేళ్ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో,రాష్ట్రంలోని 26 జిల్లాల అధ్యక్షులు,మండల కమిటీల సిఫార్సు మేరకు ఆయనను తిరిగి రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.కొత్తగా ఎన్నికలు నిర్వహించే వరకు ప్రస్తుత జిల్లా,మండల కమిటీలే యథావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.త్వరలోనే రాష్ట్ర అధ్యక్షుడి పిలుపు మేరకు అన్ని జిల్లా కలెక్టరేట్ల ముట్టడి,రాస్తారోకోలు వంటి ఉధృత పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.విశ్వకర్మలందరూ విభేదాలు పక్కనపెట్టి,ఐక్యంగా ఉండి తమ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు భీమోజు సురేందర్ చారి,పట్టణ అధ్యక్షుడు నాగుల మల్యాల ప్రసాద్,జిల్లా,మండల కమిటీల ప్రతినిధులు అబ్బోజు కోటయ్య,నూతి రవీంద్ర చారి,ఎర్రోజు వీరస్వామి,అక్కనపల్లి కుమార్ తోపాటు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కుర్మపల్లెలో వైద్య శిబిరం



**పెద్దపల్లి,ఏప్రిల్ 10(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం కురుమ పల్లె గ్రామంలో శుక్రవారం ప్రజా పాలన ప్రజా ప్రణాళిక భాగంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ రాగినేడు (పి హెచ్ సి) ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 56 మంది గ్రామ ప్రజలకు , షుగర్ స్క్రీనింగ్ ,వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొర్రె లక్ష్మి--రాయలింగు యాదవ్, ఉప సర్పంచ్ బీటీ అశోక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్,ఎన్ సి డి నర్సింగ్ ఆఫీసర్ మోలుమూరి దీన దేశాయి,ఎ ఎన్ ఎం రజిని, ఆశ లత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ,ఎస్.ఎస్.సి

## ఇంటర్మీడియట్ హాల్ టికెట్లు విడుదల

**- జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద**



**పెద్దపల్లి,ఏప్రిల్ 10(జనంసాక్షి) :** జిల్లాలో ఏప్రిల్/మే 2026 నెలల్లో జరగనున్న తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఎస్.ఎస్.సి , ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద శుక్రవారం ప్రకటనలో తెలిపారు.ఈ పరీక్షలు ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 27 వరకు నిర్వహించబడతాయని ,అభ్యర్థులు తమ హాల్ టికెట్లను అధికారిక వెబ్సైట్ (హెచ్ టి టి పిఎస్/డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ తెలంగాణ ఓపెన్ స్కూల్. ఓ ఆర్ జి)నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని, విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యామ్నాయంగా మీసేవ వాట్సాప్ సర్వీస్ మొబైల్ నెంబర్ 8096958096 ద్వారా హాల్ టికెట్లను ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవాలని,అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఈనెల 17,18,న దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రెండవ రాష్ట్ర మహాసభలు

**○ విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ**

**○ స్థలం అబ్నూస్ ఫంక్షన్ హాల్ పోచమ్మ మైదానం వరంగల్**

**సుల్తానాబాద్,ఏప్రిల్ 10(జనంసాక్షి) :**
ఈనెల 17 18 తేదీలలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగే రెండవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్, పేరుక లక్ష్మణ్, పేరుక సతీష్, క్యాదాసి రాజు, మోల్గూరి కళ్యాణ్, ఇంజపురి దేవదాస్, కల్వల మహేష్, కవ్వంపల్లి సాయినాథ్లు, పోస్టర్ ఆవిష్కరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ తరతరాలుగా అణిచివేత అంటరానితనం వివక్షత దోపిడి పీడనాల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన ఆశేష శ్రామిక కులాల అభ్యున్నతి లక్ష్యంగా ఆవిర్భవించిన దళిత హక్కుల పోరాట సమితి అత్యంత దారుణంగా బలైపోతున్న దళితులను సామాజిక ఆర్థిక రాజకీయ ఆధిపత్యాన్ని ప్రశ్నించి అనిచివేతలను ఎదిరించి సమానత్వాన్ని సాధించేందుకు గాను సంఘటితంగా చైతన్యవంతం చేయడానికి ఏకైక ప్రధాన లక్ష్యంతో దళిత సామాజిక దృక్పథంతో తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభలు వరంగల్ పట్టణంలోని పోచమ్మ మైదానం అబ్నూస్ ఫంక్షన్ హాల్ లో ఈనెల 17 18 తేదీలలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 76 సంవత్సరాల స్వాతంత్ర పరిపాలనలో నేటికీ దళితులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని సమానత్వం సామాజిక న్యాయం కుల నిర్మూలన కాగితాలకే పరిమితమైందని తాళ్లపల్లి లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత బలహీన వర్గాల హక్కుల కొరకు అభివృద్ధికి రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్లు కొన్ని సంవత్సరాలుగా పాలకులు అమలుపరుస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలు ప్రైవేటీకరణ విధానాల వలన రోజురోజుకు ప్రభుత్వ రంగ పరిశ్రమలు స్థాపన లేక ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటుకరించటం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలలో ఉపాధి కల్పించు సంస్థలు లేక కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాలు ప్రవేశపెట్టడం వలన రిజర్వేషన్ల ఉనికికే ప్రమాదం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాక్లాగ్ ఉద్యోగుల భర్తీలో కేంద్ర ప్రభుత్వం పనితీరు ఆమోదయోగ్యంగా లేదని స్పష్టం చేశారు. వీటన్నిటికీ నిరసనగా జరిగే దళిత హక్కుల పోరాట సమితి రెండవ రాష్ట్ర మహాసభలను రాష్ట్రవ్యాప్తంగా హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. రెండు రోజుల మహాసభలలో ముందస్తు ప్రణాళిక కార్యాచరణలతోపాటు తీసుకోవలసిన జాగ్రత్తలు ఆందోళన కార్యక్రమాలను రాష్ట్ర నాయకత్వం చర్చించి పలు సంచలన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని అట్టడుగు వర్గాలు దళితులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు.




# మర్డర్ కేసులో నేరస్తునికి జీవిత కాలం కఠిన కారాగారా జైలు శిక్ష. 2,000,రూపాయల జరిమానా

సుల్తానాబాద్,ఏప్రిల్ 10(జనంసాక్షి) : మర్డర్ కేసులో జాడి కనకయ్య అనే నేరస్తునికి జీవిత కాలం కఠిన కారాగార శిక్షతోపాటు 2000 రూపాయల జరిమానా విధించారు. వివరాలలోకి వెళితే, ఫిర్యాదురాలు జేజేలా శారదా గ్రామశీ కాచాపూర్ లో నివాసం ఉంటారు. మృతుడు జేజేల చేత్తయ్య ఏ అశోక్ ఫిర్యాదురాలికి తండ్రి నేరస్తుడు జాడి కనకయ్య ఫిర్యాదురాలికి తాత అవుతాడు.ఫిర్యాది తన అమ్మమ్మ అయిన జాడి శంకరవ్వ, తల్లి అంజలి, తండ్రి అయిన చేత్తయ్య ఏ అశోక్ (మృతుడు) కలిసి వారి యొక్క ఇంటిలోనే గత 10 సంవత్సరాల నుంచి వారితోనే వారింట్లోనే కలిసి ఉంటున్నది ఫిర్యాదురాలు తాత అయినా నేరస్తుడు జాడి కనుకయ్య వీరితో కలిసి ఉండకుండా ఒక్కడే అదే గ్రామంలో తన ఇంటిలో నివసిస్తున్నాడు నేరస్తుడు జాడి కనుకయ్య తన భార్య అయిన జాడి శంకరవ్వకు తన అల్లుడు అయిన చేత్తయ్య ఏ అశోక్ (మృతుడు) మధ్య అక్రమ సంబంధం ఉందని అనుమానం పెంచుకొని పథకం ప్రకారం తేది 18న ఉదయం 11:00 గంటలకు తన అల్లుడు చేత్తయ్య ఏ అశోక్ (మృతుడు) నేరస్తుడి ఇంటికి పని ఉండి పోగా నేరస్తుడు జాడి కనుకయ్య తన అల్లుడి,చేత్తయ్య ఏ అశోక్ (మృతుడు) తో తన భార్య జాది శంకరవ్వ విషయంలో గొడవపడి పథకం ప్రకారం చేత్తయ్య ఏ అశోక్ (మృతుడు)ని తలపైన బండరాయి మరియు ఇనుప రాడ్డు తో బలంగా కొట్టగా తన అల్లుడు చెత్తయ్య అక్కడే క్రింద పడిపోయి చనిపోయినాడు .వెంటనే అక్కడే చుట్టూ పక్క ఉన్న వారి బంధువులు వచ్చేసరికి నేరస్తుడు కనకయ్య వారిని చూసి అక్కడినుండి పారిపోయినాడు.

పిర్యాది తన తండ్రిని చంపినా నేరస్తుడు జాడి కనుకయ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయగా అప్పటి జూలపల్లి ఎస్సై శ్రీధర్ కేసు నమోదు చేసినారు. సుల్తానాబాద్ సీఐ. సుబ్బా రెడ్డి పరిశోధన ప్రారంభించి నేరస్తుడుని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినారు. తదుపరి నేర పరిశోధన పూర్తిచేసి కోర్ట్ లో చార్జ్ షీట్ దాఖలు చేసినారు తదుపరి జిల్లా కోర్టుపెద్దపల్లి లో కేసు విచారణ జరిగినది ఇరువురి వాదనలు విన్న తర్వాత, పెద్దపల్లి కోర్ట్ ప్రిన్సిపల్ జడ్జి .సునీత నేరస్తుడు జాడి కనకయ్య నేరం చేసినట్లు రుజువు కావడం వలన నేరస్తునికి జీవితకాలం కఠిన కారాగార శిక్ష 2,000/- రూపాయల జరిమానా విధించినారు.” నేరస్తునికి శిక్ష పడడానికి ముఖ్యపాత్ర వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్: డొంకెన రవి సాక్షులను ప్రవేశపెట్టి తన వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలకపాత్ర పోషించారు. పెద్దపల్లి డిసిపి రాశీరెడ్డి గజ్జి,కృష్ణ ఏసీపీ పెద్దపల్లి పర్యవేక్షణ లో సాక్షులను ప్రవేశపెట్టడానికి సహకరించిన సీఐ సుబ్బారెడ్డి సుల్తానాబాద్, ఎస్సై. సిహెచ్,సనత్ కుమార్, జూలపల్లి కోర్ట్ హెడ్ కానిస్టేబుల్. శ్రీనివాస్,హెచ్ సి. 204, శ్రీనివాస్,పి సి3097గ్రా,జూలపల్లి, లైజెన్ అధికారి కోటేశ్వర రావు హెచ్ సి 2465 లను రామగుండం కమీషనర్ అంబర్ కిషోర్ జూ ప్రాసిక్యూషన్ బృందానికి అభినందనలు తెలిపినారు.



# నిరుపేద కుటుంబానికి అండగా మడ్డి సాయికిషోర్ గౌడ్.5,000 ఆర్థిక సహాయం

**సుల్తానాబాద్,ఏప్రిల్ 10(జనంసాక్షి) :**
ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని చాటిచెప్పారు యువ నాయకులు మడ్డి సాయికిషోర్ గౌడ్. వివరాలలోకి వెళితే,మండలం లోని ఐతరాజుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ సభ్యుడు న్యాతరి రాజయ్య ఆరోగ్యంతో ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మడ్డి సాయికిషోర్ గౌడ్, కల్వల ప్రభాకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తక్షణ సహాయంగా మడ్డి సాయికిషోర్ గౌడ్ 3,000, కల్వల ప్రభాకర్ 2,000,మొత్తం 5,000, రూపాయలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఏ నిరుపేద కుటుంబానికి ఆపద వచ్చినా, కష్టాల్లో ఉన్నా ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈర్ల రమేష్, రాజశేఖర్, రామకృష్ణ, అజయ్, అరవింద్, కార్తీక్,తదితరులు పాల్గొని మృతుని కుటుంబానికి సానుభూతి తెలిపారు.

# మంచరామి గ్రామంలో సేవామూర్తి కార్యక్రమం

**సుల్తానాబాద్,ఏప్రిల్ 10(జనంసాక్షి) :**
మండలంలోని, మంచరామి గ్రామంలో సేవామూర్తి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగడి వాడి స్కూల్ విద్యార్థులకు పోషకాహారం అందించడంతోపాటు,గర్భిణీ స్త్రీలకు చిన్నపిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు.ఈ సేవా కార్యక్రమాన్ని మంచరామి సర్పంచ్ ఉప్పు లక్ష్మీ ఆధ్వర్యంలో జరిగింది. అంగడి బడి టీచర్ ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.





# రాములపల్లి లో స్వచ్ఛ శుక్రవారం

**ఎలిగేడు,ఏప్రిల్ 10(జనంసాక్షి) :**
మండల పరిధిలో ని రాముల పల్లి గ్రామంలో శుక్రవారము సర్పంచ్ సిద్ది తిరుపతి యాదవ్ ఆధ్వర్యములో స్వచ్ఛ శుక్రవారము కార్యక్రమాన్ని నిర్వహించారు .తడి చెత్త,పొడి చెత్త వేరు చేయుట ప్లాస్టిక్ లను ఇంటి లోనే సెగ్రగేషన్ చేసేల గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా సెగ్రగేషన్ షెడ్ నుండి రైతుల పొలాలకు కలుపుతూ గ్రావెల్ రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమములో సర్పంచ్ తిరుపతి యాదవ్ తో పాటు సి ఏ ,పంచాయతీ కార్యదర్శి సిబ్బంది ఉన్నారు.



